ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 21 నవంబరు, 2025 | పేజీలు : 08

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి

### కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టు లో జనగాని సంధ్యారాణి, రాజ్యలక్ష్మి అనే లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు తుది దశ కు చేరుకోగా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరికృష్ణ, తహసిల్దార్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిపిఐ పోరాటాలతోనే ప్రజలకు న్యాయం

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ప్రజా పోరాటాలే కమ్యూనిస్టుల వందేళ్ళ చరిత్ర అని, మతోన్మాద, కార్పోరేట్ కొమ్ము కాస్తున్న బిజెపి విధానాలను కమ్యూనిస్టులే తిప్పికొట్టాలని, దేశంలో ఉన్న సహజ సంపదను కార్పోరేట్‌లకు దోచి పెడుతున్న మోడీకి గుణపాఠం చెప్పాలని సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదరశి మారుపాక అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టిన బస్సు ప్రచార జాత గురువారం మహబూబాబాద్ జిల్లాలో ప్రవేశించింది. జిల్లా కేంద్రంలో జాతాకు బోనాలు, బతుకమ్మలతో మహిళలు, డప్పు చప్పుళ్ళు, ఎర్రజండా కవాతుతో సిపిఐ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ సెంటర్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశం ఎటుపోతోందని వందేళ్ళ కమ్యూనిస్టులు ప్రజా ఉద్యమాలు చేస్తున్నా కార్పోరేట్ శక్తుల చేతుల్లో ప్రభుత్వాలు కీలు బొమ్మలుగా తయారై పేదలను మరింత పేదలుగా తయారు చేస్తూ నేటికీ కూడు, గుడ్డ, నీడ లేకుండా పేదలు అల్లాడి పోతున్నారని దేశం ఎటుపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వందేళ్ళ ఘనమైన చరిత్ర కలిగి ప్రజా ఉద్యమాలకు కంకణం కట్టుకున్న పార్టీ సిపిఐ అని నేడు సిపిఐ పోరాటాల వల్లనే పేదలకు న్యాయం జరుగుతోందని, రైతులకు చట్టాలు, దున్నేవాడికి భూమి హక్కని చట్టాలు, 29రకాల కార్మిక చట్టాలు తీసుకువచ్చింది కమ్యూనిస్టు పార్టీయే నని ఆయన స్పష్టం చేశారు. భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం రావాలని నాడు గర్జించిన పార్టీ సిపిఐ అని, ఎన్నోపోరాటాలు, త్యాగాలు చేసి ఎంతో మంది అమరవీరుల రక్త తర్పణంతో భారత దేశ విముక్తి కోసం ఎంతో మంది కమ్యూనిస్టులపై కుట్రలు పన్ని జైళ్ళలో పెట్టి హింసలు పెట్టినా ప్రజా సంఘాలను నిర్మించి ప్రజాపోరాటాలు చేసిందని అన్నారు. ఈ పోరాటాల చరిత్రలో 10లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర ఉందంటే అది భారత కమ్యూనిస్టు పార్టీదేనన్నారు. సిపిఐ పుట్టినప్పటి నుంచి అలుపెరుగని పోరాటాలు చేస్తూ వందేళ్ళ చరిత్ర పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం

**పేదల కోసమే భారత కమ్యూనిస్టు పార్టీ : సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాస్‌రావు**

ఈ దేశంలో పేదల కోసం పనిచేసే పార్టీ ఉందంటే అది కేవలం భారత కమ్యూనిస్టు పార్టీయేనని, అనేక ఉద్యమాలు చేసి ఈ దేశంలో ఉండే రైతుల కోసం, కార్మికుల కోసం , విద్యార్థుల కోసం, మహిళల కోసం, యువకుల కోసం అనేక పోరాటాలు చేసి వారి హక్కులను సాధించిన ఘనత సిపిఐకి ఉందన్నారు. ఈ రోజు సిపిఐ పుట్టి 100 సంవత్సరాలు అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయింది. ఈ 78 సంవత్సరాల్లో ఈ దేశంలో నేటికి 6కోట్ల మంది బాలకార్మికులు రెస్టారెంట్లలో, హోటల్స్‌లో, బార్లలో, ఎడ్లు, గొడ్లు కాస్తున్నారని, ఇది ప్రభుత్వం చెప్పిన లెక్కలే అన్నారు. లక్షలాది మంది చదువుకున్న యువకులకు ఉద్యోగాలు లేక నానా అవస్తలు పడుతున్నారని, రైతులకు వ్యవసాయ పనిముట్లు కొనాలంటే వాటిపై జిఎస్‌టి వేస్తూ, రైతులకు పండించిన పంటకుకూడా గిట్టుబాటు ధర కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితిలో దేశంలో బిజెపి ప్రభుత్వం పయనిస్తోంది. ప్రజానాట్యమండలి కళాకారుల పాటలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, రేషపల్లి నవీన్, వీరవెల్లి రవి, మామిండ్ల సాంబలక్ష్మి , వరిపెల్లి వెంకన్నతోట రమేష్, జలగంప్రవీణ్, మంద శంకర్, నక్కా నాగార్జున, రవిచంద్రబోస్, వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, చొప్పరి శేఖర్, వంకాలయపాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి



**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం కోమటిపల్లి లోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, చింతగట్టులోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ముందుగా కోమటిపల్లి లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ప్రతిరోజు ఎంత మంది చిన్నారులు కేంద్రానికి వస్తుంటారని అంగన్వాడీ టీచర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఒకటి నుండి ఐదో తరగతి వరకు ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఎలా చదువుతున్నారు, ఆంగ్ల భాషలో బోధిస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టరు అడిగి. పాఠశాల విద్యార్థులతో ఆంగ్లంలోని పాఠ్యాంశాన్ని చదివించి దాని అర్థం తెలుసా అని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. ఆంగ్ల పాఠాన్ని ఉపాధ్యాయురాలు చెబుతుండగా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా చింతగట్టులోని ప్రాథమిక పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో రోజు ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారని, ఆంగ్లంలో విద్యార్థులకు చదవడం రాయడం వచ్చా అని, అందరికీ యూనిఫామ్స్ ఇచ్చారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను గణిత గురించి అడిగారు. ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. గదిలో పాఠ్యాంశాన్ని బోధిస్తున్న ఉపాధ్యాయుడితో విద్యార్థులకు ఏ మాధ్యమంలో పాఠ్యాంశాన్ని బోధిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల నమోదు చేస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పాఠ్యాంశం అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. ఈ రోజు మెనూ ప్రకారం ఏం వండారు అని భోజన పదార్థాలను తనిఖీ చేశారు. డైనింగ్ హాల్ ను కలెక్టర్ పరిశీలించారు.

## పక్కాగా 'విజయోస్తు 2.0'
# వంద శాతం హాజరు కావాలి

**ప్రజాపక్షం/జనగామ:** విజయోస్తు 2.0 పక్కాగా అమలు చేసి వంద శాతం హాజరు, వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జనగామ జల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. గురువారం మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్ హెచ్ఎంలు, రెసిడెన్సియల్ పాఠశాలల ప్రిన్సిపాల్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్‌పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లుతో పలు అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విధ్యాశాఖ అధికారి పింకేష్‌కుమార్‌తో కలిసి సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ ఉపాధ్యాయులకు, విద్యార్దులకు వంద శాతం హాజరు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించరాదని, ఎక్కువ గైర్హాజర్ కలిగిన మండలాలు, పాఠశాలలపై చర్యలు ఉంటాయన్రాను. యూడేస్ ప్లస్ పోర్టల్‌లో పాఠశాల వసతుల సమాచారం ఉపాధ్యాయుల సమాచారం, విద్యార్థుల సమాచారంను తప్పని సరిగా పూర్తి చేయాలన్నారు. ఇంత వరకు ఏ ఒక్క అధికారి కూడా విజిల్ చేయని పాఠశాలను గుర్తించి తక్షణమే ఆయా పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారులు , స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు విజిట్ చేయాలన్నారు. జిల్లాలో ప్రత్యేక రూపొందించిన దిక్సూచి కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో తప్పని సరిగా అమలు అయ్యేలా చూడాలన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి గ్రాంట్ సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏడి సత్య ప్రసాద్, ఏఎం శ్రీనివాస్, జిసిడిఓ గౌసియాబేగం, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వయించాలి**

స్థానిక సంస్థల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వయించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లలో జరిపిన సమీక్ష అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వయించారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్ల్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఓటర్ల జాబితా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు అందరు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు.



# పాలకుల విధానాలతో రైతుల పరిస్థితి ఆందోళనకరం

**ప్రజాపక్షం/వరంగల్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వాలు ఊడిగం చేస్తున్నాయని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో వివిధ రైతు సంఘాల సంయుక్త సమావేశం చిర్ర సూరి అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల దోపిడీకి వ్యతిరేకంగా, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాలని, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2025ను ఉపసవరించాలని, రుణమాఫీ చట్టం చేయాలని, తదితర డిమాండ్లపై పోరాటాలను ఉధృతం చేసిన కేంద్ర పాలకులు స్పందించక పోగా కార్పొరేట్ అనుకూల విధానాలను బరితెగించి అమలు చేయటానికి పూనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే పత్తి రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా సిసిఐ అనేక ఆంక్షలు విధించి మద్దతు ధరకు పత్తిని అమ్ముకోలేని స్థితి తెచ్చిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతుల పంటలకు మద్దతు ధర, రుణమాఫీ చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2025ను ఉపసంహరించాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలని, రోజుకు 700 వేతనం ఇవ్వాలని, అకాల వర్షాలకు తుఫాన్లకు నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు 25000 ఉద్యాన వాణిజ్య పంటలకు ఎకరాకు 50,000 రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పంటలకు బోనస్ ఇవ్వాలని, లేబర్ కోడ్లను రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయటానికి ముమ్మర ప్రయత్నం చేస్తున్న కేంద్ర పాలకుల విధానాలను వ్యతిరేకిస్తూ నవంబర్ 26వ తారీకున జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శన ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్లు వివిధ రైతు సంఘాల బాధ్యులు వీరగోని శంకరయ్య, కుసుంబ బాబురావు, రాచర్ల బాలరాజు, సోమిడి శ్రీనివాస్, చల్లా నర్సింహారెడ్డి, చిర్ర సూరి, సుధమల్ల భాస్కర్, వల్లందాస్ కుమార్, రైతు సంఘాల నాయకులు ఓదెల రాజన్న, మైదం పాణి, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుల సస్పెండ్

**ప్రజాపక్షం/రాయపర్తి:** విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ డీఈఓ రంగయ్య నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. రాయపర్తి మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు జగన్మోహన్, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు విధి నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు ఇటీవల ఎంఈఓ శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి పాఠశాలను పలుమార్లు సందర్శించి విచారణ చేపట్టడంతో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారు.

## ప్యాడీ డ్రై యంత్రంతో రైతులకు ఉపశమనం



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మార్కెట్‌లో ప్యాడి డ్రై ప్రారంభం చేసిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి రైతు ధాన్యం తేమ సమస్యకు శాశ్వత పరిష్కారం వైపు అడుగు వేసినట్లు మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. నెక్కొండల మార్కెట్ యార్డులో రైతుల ధాన్యాన్ని తక్కువ సమయంలో తేమ తగ్గించి అమ్మకానికి సులభతరంగా చేసే లక్ష్యంగా ప్యాడీ డ్రై యంత్రాన్ని గురువారం మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు రైతులకు ఎదురవుతున్న అధిక తేమ సమస్యను పరిష్కరించేందుకు ఈ యంత్రం వినియోగంలోకి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తేమ అధికంగా ఉండడం వలన రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడుతున్నారు. ఈ యంత్రం గంటకు సుమారు 30 క్వింటాళ్ల వరకు ధాన్యాన్ని డ్రై చేయగలదు. రైతులు ట్రాక్టర్ల ద్వారా స్వంత ఖర్చులతో యంత్రాన్ని బుక్ చేసుకొని ఉపయోగించుకోవచ్చునని, యంత్రం వినియోగంలోకి రావడంతో కొనుగోలు కేంద్రంలో అమ్మకం సులభమవుతుంది. ఇది పూర్తిగా రైతుల సౌకర్యార్థమే మార్కెట్ కమిటీ నిధులతో కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సభ్యులు బొమ్మరబోయిన రమేష్, మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విలీన గ్రామాల కార్మికులకు కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే వేతనం అందించాలి

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట పురపాలక సంఘం పరిధిలో విలీనం అయిన గ్రామాలలో పనిచేస్తున్న సిబ్బందికి నర్సంపేట పురపాలక సంఘంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే వేతనం ఇవ్వాలని బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు అన్నారు. తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (బిఆర్‌టియు అనుబంధం) సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పురపాలక సంఘంలో విలీనమైన 8 గ్రామాలు మహేశ్వరం, రాముల్ నాయక్ తండ, పర్శ నాయక్ తండ, నాగుర్లపల్లి, మాధన్నపేట, ముగ్ధంపురం, రాజపల్లె, ముతోజిపేట గ్రామాల నుండి 34



మంది సిబ్బంది కారోబార్లు, పంపు ఆపరేటర్లు, స్వీపర్లు తదితర విభాగాలలో పని చేస్తున్న కార్మికులను నర్సంపేట పురపాలక సంఘంలో విలీనం చేసుకొని పట్టణంలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకులు గడ్డం సమ్మయ్య, కార్మికులు పర్శురాములు, మహేందర్, శ్రీశైలం, శ్రీనివాస్, కృష్ణ,యాకూబ్, రమేష్ వీరన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడటంతో పాటు మనుషుల్లో స్నేహవాన్ని పెంపొందిస్తాయని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు. ములుగు ఎస్పి డాక్టర్ శబరిష్ ఐపిఎస్ ఆదేశానుసారం గురువారం వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామ శివారులో గల క్రికెట్ గ్రౌండ్లో



పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఎస్సై చల్ల రాజు నిర్వహించారు. జర్నలిస్టులను రెండు టీములుగా విభజించడంతోపాటును పోలీస్ టీమ్ ను సైతం ఏర్పాటుచేసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఆడించారు. ఈ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ రసవత్తరంగా కొనసాగింది. ఏలాంటి ప్రాక్టీస్ లేకున్నప్పటికి జర్నలిస్టులు క్రికెట్ క్రీడలో అద్భుత ప్రదర్శనను కనబరిచారు. నల్లగొండ శివారులో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న విషయాన్ని తెలుసుకొని చుట్టుపక్క గ్రామాల ప్రజలు యువత అధిక సంఖ్యలో తరలివచ్చి ఆటను వీక్షించారు. క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులను సెలెక్ట్ చేసి జిల్లాస్థాయికి ఎస్సై చల్ల రాజు ఎంపిక చేశారు. పోలీసు వర్సెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కు నల్లగుంట మరియు లక్ష్మీ దేవి పేట గ్రామానికి చెందిన యూత్ సభ్యులు తమ వంతు సహాయ సహకారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ చల్ల రాజు తో పాటు జర్నలిస్టులు రామిడు కృష్ణారెడ్డి, భేతి సతీష్ యాదవ్, రంగిశెట్టి రాజేందర్, ఒద్దుల మురళి, తీగల యుగంధర్, పిల్లలమర్రి శివ,కేతిరి బిక్షపతి, గోరంట్ల విజయ్, బానోత్ యోగి, మామిడిశెట్టి ధర్మ తేజ, దేశిని వినీల్, బీరెల్లి రవి రాజా, రామిడి కర్ణాకర్, బీమలాల్ నాయక్, మామిండ్ల సంపత్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నవంబర్ 23న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హన్మకొండ నయీమ్ నగర్ మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీలో ఈ నేల 23న జరిగే మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ పోస్టర్ ను కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఐఐటి, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ అయిన రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ ఈ నేల 23న దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టాలెంట్ టెస్ట్ ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అర్హులని అన్నారు. దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ టెస్ట్ వ్రాసే విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, రూ. 2.50 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మోషన్ ఐఐటీ, నీట్ వరంగల్ సెంటర్ నుండి కూడా మోషన్ టాలెంట్ టెస్ట్ లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు మొదటి ర్యాంక్ విద్యార్థికి ల్యాబ్ టాప్ రెండవ ర్యాంక్ సాధియించిన




విద్యార్థి కి టాబ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. కావున ఈ మంచి అవకాశాన్ని ఈ సంవత్సరము 10వ తరగతి చదువుతున్న స్టేట్, సిబిఎస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టాలెంట్ టెస్ట్ రిజిస్ట్రేషన్ కోసం 9703000850/851/852 సెల్ నెంబర్లకు గాను మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ నయీమ్ నగర్, హన్మకొండ నందు సంప్రదించగలరని వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, ఏజీఎం శనిగరపు సుమన్, ఏవో తాళ్ల పెల్లి రమేష్, పాక నాగరాజు, బోడ సంతోష్, జి. అనిల్, రంజిత్, కాలేజీ సిబ్బంది లక్ష్మ ణ్, మౌనిక, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి రెండు రోజులు జైల్ శిక్ష

**ప్రజాపక్షం/వేలేరు:** మండలంలోని లోక్యతండకు సంబందించిన గుగులోతు నర్సింహులు బుధవారం సాయంత్రం మద్యంసేవించి కారు డ్రైవింగ్ చేస్తుండగా డ్రంకెన్ డ్రైవ్ చేయుచుండగా పట్టుబడిని వ్యక్తిని హనుమకొండ జిల్లా రెండవ సెషన్ కోర్టులో రెండురోజుల జైలు శిక్షపడిందని ఎసై ఎ సురేష్ తెలిపారు.ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారి విధిన్విహణలోబాగంగా పోలీస్ సిబ్బంతో పెట్రోలింగ్ చేయుక్రమంలో నర్సింహులు మద్యం సేవించి కారు డ్రైవింగ్ చేయుచుండగా పరీక్షించగా మోతాకు మించి మద్యం సేవించినట్లుగా గుర్తించి వాహనదారునిపై కేసునమోదు చేసి గురువారం కోర్టులో హాజరు పరుచగా హనుమకొండ జిల్లా అదనపు న్యాయమూర్తి రెండురోజులు జైలు శిక్షవిధించడంతో అతనిని గురువారం హుజురాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

## డెంటల్ క్లినిక్ డాక్టర్ శేషు కుమార్ పై కేసు నమోదు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్:** హనుమకొండ పట్టణంలోని కాకాజి కాలనీలో డాక్టర్ శేషు కుమార్ జీఎల్ఎస్ డెంటల్, ఇంప్లాంట్ సెంటర్ ని గత కొన్ని సంవత్సరాలుగా నడుపుతున్నాడవి,సదరు దంత వైద్యుడు తనకు ఎంటీఎస్ డిగ్రీ లేకపోయినా పత్రికాముఖంగా ప్రచురణలు ఇస్తూ గత కొద్ది కాలంగా నగర ప్రజలను మోసం చేస్తున్నాడని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ బాధ్యులు రాష్ట్ర దంత వైద్య మండలి, కలెక్టర్ కు, జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు.రాష్ట్ర దంతమండలి, జిల్లా వైద్యాధికారి ప్రాథమిక విచారణ జరిపి సదరు డాక్టర్ శేషు కుమార్ ఎటువంటి ఎండీఎస్ డిగ్రీ పట్టా లేకుండా వైద్యం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నట్టు నిర్ధారించి సదరు డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి హనుమకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్వచ్ఛ ఆటోలు ప్రతి గృహం నుండి చెత్త సేకరణ చేయాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** స్వచ్ఛ ఆటోలు వారికి కేటాయించిన జాబితాలోని ప్రతి గృహం నుండి చెత్త సేకరణ చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. గురువారం నగర పరిధి 60వ డివిజన్ పరిధిలోని ఎస్‌బిహెచ్ కాలనీ, టీచర్స్ కాలనీ ఫేజ్ 1, 2 విజయపాల్ కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సందర్శించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా 60వ డివిజన్ పరిధిలో ఉన్న ఆరు ఆటోల రూట్ల నిర్వహణను పరిశీలించి, అందులో 5 ఆటోలు సుమారు 95 శాతం పని చేస్తున్నాయని మిగతా ఆటో 65 శాతం మాత్రమే ఉందని గుర్తించిన కమిషనర్ రెగ్యులర్‌గా ఆటో క్షేత్రస్థాయిలో నిర్దేశిత చెత్త సేకరణ చేయాలని హెచ్చరించారు. చెత్తను మొత్తం కలిపి కాకుండా తడి పొడిగా వేరు చేసి అందించేలా చూడాలని అన్నారు. ఎస్‌బిహెచ్ కాలనీని సందర్శించే క్రమంలో తమ ప్రాంతం లోతట్టుగా ఉందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా ఈ ప్రాంతంలో డ్రైయినేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఈఈని ఆదేశించారు. బయో కంపోస్ట్ యూనిట్‌లు సక్రమంగా నిర్వహించాలని కమిషనర్ ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈ రవికుమార్, సానిటరీ సూపర్‌వైజర్ నరేందర్,పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గోగుల ఎల్లమ్మ మనువడు రామసాని రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని గురువారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, నూనె క్యాన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లేతాకుల రంగారెడ్డి, గారె నర్సయ్య, ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసుఫ్, సంకినేని ఎల్లస్వామి, చందురాం, ఐత జంపి, గ్రామాధ్యక్షుడు తెరాల యాకయ్య, ఎద్దు రమేశ్, కొండా యాకయ్య, రాజారపు రాజు, చిర్ర శ్రీనివాస్, కనుకుట్ల కొమురయ్య, రసాల రామ్మూర్తి, నరబోయిన సంపత్, కనుకుట్ల సంతోష్, మద్దుల సారయ్య, అంజి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై వరి ధాన్యం ఆరబోస్తే చర్యలు: డిసిపి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబోస్తే చర్యలు తప్పవని వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం వారు మాట్లాడుతూ రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టడం ప్రమాదకరమని వారికి అవగాహన కల్పించారు. గ్రామాలలో రైతులు రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టడం మూలంగా ముఖ్యంగా రాత్రిపూట ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. కాబట్టి వాహనదారులు సైతం గ్రామాలకు వెళ్లేట పుడు వేగం తగ్గించుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాల నుడి కొంత బయటపడే అవకాశం ఉందన్నారు. ప్రజల ప్రాణాల భద్రతకై రైతులు ప్రాధాన్యత ఇచ్చి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు ధాన్యం ఆరబోసే ప్రత్యామ్నాయ ప్రదేశాలను వినియోగించుకోవాలని కోరారు.

# జ్ఞానాన్ని పెంపొందించేదే గ్రంథాలయం

**ప్రజాపక్షం/కమలాపూర్:** చిన్నతనం నుంచే పుస్తకాలను చదువుతూ జ్ఞానాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయాలు ఎంత దోహదపడతాయని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల కళాశాల ప్రిన్సిపల్ వి. సౌజన్య మాట్లాడుతూ.. విద్యార్థులు అందరు ప్రతిరోజు కొంత సమయం పుస్తక పఠనం కోసం కేటాయించాలని, దీని ద్వారా మన చదువుకు, నిత్య జీవితానికి, వ్యక్తిగత అంశాలకు ఉపయోగపడే ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చని, తద్వారా జ్ఞానమును, విజ్ఞానమును పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి. సంధ్యారాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ ఎన్‌సిసి డే ముందస్తు సంబరాలు



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వై. యశస్విని ఎన్సిసి కేర్ ఆధ్వర్యంలో 77వ ఎన్‌సిసి డే ఉత్సవాలను ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి 8(టి) గర్ల్స్ బెటాలియన్ వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ రవీంద్ర కుమార్ రవి పాల్గొని, మాట్లాడుతూ ఎన్సిసి డే ని ప్రతి సంవత్సరం నవంబర్ 23న జరుపుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ సి సి లో చేరిన విద్యార్థినులు ఎంతో క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతారని, ఈ ఎన్‌సిసి లో చేరి సర్టిఫికెట్స్ పొందడం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో మంచి ఉద్యోగ అవకాశాలు అవకాశాలు ఉంటాయని ,దీని ద్వారా ఆర్మీలో చేరి దేశ భద్రతలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. బిక్షాలు పాల్గొని మాట్లాడుతూ ఈ ఎన్‌సిసి యూనిట్ ను మన కళాశాలలో పునః ప్రారంభించడం సంతోషంగా ఉందని, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చినటు వంటి విద్యార్థులు, ఆత్మరక్షణ, దేశభక్తి ,క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం తదితర అంశాలు ఈ ఎన్సిసి ద్వారా విద్యార్థినులకు అలవరచు తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూర్పాటి వెంకటేష్, కళాశాల సూపరిండెంట్ వీరు నాయక్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం ఎన్‌సిసి క్యాడెట్స్ చేసినటు వంటి విన్యాసాలు చాలా ఆకట్టుకున్నాయి. ఎన్ సి సి గీతాన్ని ఆలపించారు.

# పట్టుదలతోనే సామాజిక కార్యక్రమాల నిర్వహణ సాధ్యం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** శ్రమ, పట్టుదలతోనే సామాజిక కార్యక్రమాల నిర్వహణ సాధ్యపడుతుందని ప్రముఖ వైద్యులు వేముల ప్రసాదరావు అన్నారు సేవ చేయడం అందరికి సాధ్యం కాదని, కృషి,శ్రమ, పట్టుదల ఉంటేనే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతమవుతాయని అన్నారు. శ్రీ భద్రకాళి వీరభద్ర సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గురువారం బాలసముద్రం లో ప్రముఖ వైద్యులు ప్రసాద రావు ప్రారంభించారు. సుమారు 600 మందికి భోజనాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల అమావాస్య రోజు అన్న ప్రసాద వితరణ చేస్తున్న సేవాసమితి కృషి అభినందనీయమన్నారు. దివంగత పాత్రికేయులు వియల్ నరసింహరావు స్మృత్యర్థం ఆయన కుటుంబ సభ్యులు స్వీట్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పిన్నా శివకుమార్, క్రిటికల్ కేర్ వైద్యులు చిలుకమూరి గోపినాథ్,మహేష్ స్వామి, డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, నల్లా దిలీప్ కుమార్ , సత్యనారాయణ రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి , చోల్లేటి శ్రీధర్, చంద్రశేఖర్, గౌరిశెట్టి ధనుంజయ,రాధాకృష్ణ పాముల పర్తి కేశవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ దేవాలయానికి దూరంగా వైన్స్ తరలించాలి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఉత్తర ప్రదేశ్ తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయానికి అతి సమీపంలో వైన్స్ ఉండడం గమనార్హం. అబ్కారి శాఖ నిబంధనల ప్రకారం బడికి, గుడికి ,రహదారులకి దూరంగా ఉండాలని నిబంధన ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ఈ నిబంధనలను తుంగలో తొక్కుతున్న కొత్తకొండ లిక్కర్ దుకాణం యజమాని. దేవాలయ కమాన్ కి అతి సమీపంలో, ప్రతి సోమవారం కమాన్ పరిసర ప్రాంతంలో వారసంత జరుగుతుంది. ఇట్టి సంతలో చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఈ సంతకు రావడం జరుగుతుంది. సోమవారం రోజున సంతకు వచ్చిన మహిళలకు ఇబ్బందులకు గురవుతున్నారు. దేవాలయం దగ్గర వైన్స్ ఉండడం వల్ల దేవాలయ పరిసరాలలో ఎక్కడ చూసిన ఖాళీ సీసాలను పగులగొట్టి వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉంటున్నాయని భక్తులకు మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని పలువురు భక్తులు చర్చించుకుంటున్నారు.గతంలో ఈ వైన్స్ కు నిబంధనలకు విరుద్ధంగా ఉందని సదరు వ్యక్తి వైన్స్ ముందు ఫ్లకార్డులతో నిరసన తెలపడంతో దేవాలయానికి దూరంగా వైన్స్ ను తరలించడం జరిగిందని అప్పుడు ఉన్న నిబంధనలు ఇప్పుడు ఎందుకు వర్తించవు అని మాడుగుల సంపత్ కుమార్ ప్రశ్నిస్తున్నాడు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి భక్తుల మనోభావాలు భంగం కలగకుండా దేవాలయానికి దూరంగా వైన్స్ షాపు తరలించాలని వారు కోరారు. లేనియెడల వైన్స్ ముందు ధర్నా కైనా సిద్ధమని హెచ్చరించాడు.

# పత్తి రైతుల సమస్యలపై మంత్రులు కిషన్‌రెడ్డి, బండి స్పందించాలి



**ప్రజాపక్షం /జనగామ :** పత్తి రైతుల సమస్యలపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు స్పందించి 7 క్వింటాళ్ల షరతు నిబంధన ఎత్తివేయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ డిమాండ్ చేశారు. గురువారం జనగామ మండలంలోని ఓబుల్ కేశవాపూర్ గ్రామ పరిధిలో గల పత్తి మిల్లును జనగామ జిల్లా కేంద్రంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో గల పత్తి మిల్లును సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎండి అబ్బాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పత్తి రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఒక ఎకరాకు 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనే నిబంధన పెట్టడం సరియైంది కాదన్నారు. ఒక ఎకరాలకు 10 క్వింటాళ్లకు పైగా రైతులు పత్తి దిగుబడి చేస్తారన్నారు. ప్రభుత్వ నిబంధనలతో రైతులు ప్రయివేట్ వ్యాపారులకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులు తీసుకొచ్చిన పత్తిని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. పత్తి విక్రయాలు సరిగా జరగకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కేంద్ర మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, మండల కార్యదర్శి బోడ నరేందర్, పొత్కనూరి ఉపేందర్, జోగు ప్రకాష్, ఆజ్మీరా సురేష్, పాల్గొన్నారు.

# 400 వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**ప్రజాపక్షం/నూగురు వెంకటాపురం:** ములుగు జిల్లా వెంకటాపురం మండలం కాపేడు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డాన్ బోస్కో సమస్త వారి యొక్క సహకారంతో వెంకటాపురం మరియు వాజేడు మండలాల్లోని వరద ముంపుకు గురైన 400 బాధిత కుటుంబాలకు కాపేడు సంస్థ వారు నిత్యవసర సరుకులు దుప్పట్లు చాప కండవా తదితర వస్తువులు వారి యొక్క ఆఫీసు ఆవరణంలో పంచిపెట్టారు. ఈ యొక్క సేవా కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ యొక్క సేవా కార్యక్రమానికి పోలీస్ శాఖ నుంచి సిఐ ముత్యం రమేష్, ఎస్సై తిరుపతి రావు వారి యొక్క బృందంతో హాజరయ్యారు. పిసిసి చైర్మన్ మోహన్ రావు చిడం శివ మండల అధ్యక్షుడు హుస్సేను తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంబాబు, చిడం రవి తదితరులు ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ములుగు జిల్లా ఎఫ్ఓ, ఎఫ్ఎస్ఓ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, పాత్రికేయులు తదితర గౌరవనీయులు, పార్టీ నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ యొక్క సేవా కార్యక్రమాలు కాపేడు సంస్థ ఆధ్వర్యంలో ఈ యొక్క మారుమూల గ్రామాల్లో చాలా జరుగుతున్నాయని అభినందించారు. బియ్యం 10 కేజీలు కందిపప్పు కేజీ మైసూర్ పప్పు కేజీ సెనగలు కేజీ గోధుమపిండి రెండు కేజీలు కేజీ టీ పౌడర్ ఒక ప్యాకెట్ పసుపు ఒక ప్యాకెట్ కారం ఒక ప్యాకెట్ మసాలాలు మూడు వెరైటీలు చింతపండు ఒంటి సబ్బులు నాలుగు రిన్ సబ్బులు నాలుగు బ్లీచింగ్ పౌడర్ ఒక చాప ఒక బెడ్ షీట్ రగ్గులు దుప్పట్లు, కండువలు బరకం ఒక ఆయిల్ ప్యాకెట్ మొదలగు వస్తువులు 400 వరద బాధిత కుటుంబాలకు డాన్ బోస్కో సంస్థ వారు కాపాడు సంస్థ వారి యొక్కఆధ్వర్యంలో సహాయం చేశారు.

# టెండర్ పొడగింపు ద్వారా దేవాలయానికి రూ.1,80,000 ఆదాయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో 2025–26 వచ్చే సంవత్సరం వేలం పాట కాల పరిమితిలో కార్తీకమాసం రానందున కొబ్బరికాయలు, పూజా సామాగ్రి టెండర్ షెడ్యూల ఎవరు కొనుగోలు చేయకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రస్తుత కాలపరిమితి ముగిసిన టెండర్ దారునికి 42 రోజులు పొడగించి ఇవ్వడం ద్వారా దేవాలయానికి రూ.1,80,000 ఆదాయం సమకూరినట్లు ఈవో భాగం లక్ష్మి ప్రసన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రి (అభిషేకం, వాహన పూజ సామాగ్రిని మినహాయించి) తలనీలాలు పోగు చేసుకునే హక్కు లైసెన్స్ కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాటదారులు షెడ్యూల్ కొనుగోలు చేయకపోవడంతో వాయిదా వేసినట్లు ఆలయ ఆలయ ఈవో భాగం లక్ష్మి ప్రసన్న తెలిపారు. తిరిగి వేలంపాట నిర్వహించే తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు ఈవో తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ కుమారికి కాలు ఫ్రాక్చర్ కాగా హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా గురువారం వారి ఇంటికెళ్లి మహ్మద్ జాకీర్‌ను, వారి కుమారుడిని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి, అలాగే మరికొంత మంది బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, ధర్మారెడ్డి, నాయకులు నాగరాజు, సజ్జన్, గణేష్, రసూల్, వెంకన్న, తదితరులున్నారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఏర్పాటు చేయబడిన ప్రజా ప్రభుత్వం ప్రతి వర్గానికి సంక్షేమం, అభివృద్ధి అందించడానికి కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మహ్మద్ మసూద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వ లక్ష్యం అధికారంలో ఉండడం కాదు, ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా, ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** కొన్ని నెలల క్రితం మృతిచెందిన చిన్ననాటి స్నేహితుడు రాచమళ్ల సతీష్ కుటుంబాన్ని 199798 బ్యాచ్ పూర్వ స్నేహితులు రూ.37800 ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. అదేవిధంగా సతీష్ స్నేహితుడు మంచాల సంపత్ మిత్రుల ద్వారా సేకరించిన రూ.12200 కూడా వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదన్ మోహన్, సంపత్, సతీశ్వర్ రెడ్డి, సోమేశ్వర్, రాజు, రాజు, కర్ణాకర్, జరినా, రమ పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరైన డిసిపి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన గనులని ప్రతిఒక్కరు విధిగా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా భవిష్యత్‌లో ఉన్నత స్థానాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబుని కవులు, రచయితల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కారం చేయడం జరిగింది.

# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ



**ప్రజాపక్షం/మంగపేటమంగపేట:**మండలం కమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిడ్ జెన్ పాఠశాల కొండాపూర్ వారిచే స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా జ్వాలా ట్రస్ట్ గౌరవ సలహా దారులు కోలగట్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదవుకోవాలని ఎస్ఎస్సి లో పాఠశాల టాపర్ కు 10116 క్యాష్ ప్రైజ్ ఇస్తామని హామీ చెప్పారు. జ్వాలా ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు సహాయం చేయ దానికి ముందు వరసలో ఉంటుందని పెద్దవారైన తరువాత సేవగుణం కల్గి ఉండాలని చదువుతో పాటు ఆటలు కూడా ఆడాలనే స్పోర్ట్స్ యూనిఫామ్ అందిస్తున్నమని విద్యార్థులు క్రీడలలో రానించాలని కోరారు. అలాగే కిడ్ జెన్ పాఠశాల కొండాపూర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గడ్డి శ్రీనివాస్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్, మీడియా ఇంచార్జి సమ్మరావు, ఉపాధ్యాయులు ప్రసాద్, నాగలక్ష్మి, నాగమ్మ, నరేష్, రమేష్, రాజేశ్వర్ రావు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంగపేట పిహెచ్‌సిలో సమీక్షా సమావేశం

### హాజరైన జిల్లా ఆరోగ్య అధికారి గోపాలరావు

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గోపాలరావు సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సంబంధిత రిజిస్టర్లు రికార్డులు నివేదికలను పరిశీలించి శితల కాలంలో వచ్చే వ్యాధుల తీసుకునే జాగ్రతల గురించి చుంచుపల్లి మంగపేట పిహెచ్సి డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డా॥ పావన్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎన్‌సీడీ) సిబ్బందికి ఎన్సిడి స్క్రీనింగ్ శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వెంకట్ మంగపేట పిహెచ్సి వైద్య అధికారిని డా॥ స్వప్నిత చుంచుపల్లి పిహెచ్సి వైద్య అధికారిని డా॥ యమున రెండు ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎం లు, రెండవ ఏఎన్ఎం లు ఆశాలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిజెపి నాయకుడు చల్ల నారాయణ రెడ్డి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**టీవల కురిసిన వర్షాలకు పట్టు పురుగుల పెంపకం దారులు నష్టపోయారని వారిని భ్రుత్వం ఆదుకోవాలని బిజేపీ నాయకుడు చల్ల నారాయణ రెడ్డి డిమాండ్ చేసారు.గురువారం పట్టు పరిశ్రమ ఆశ్వర్యంలో సాగు చేస్తున్న తోటలను సందర్శించారు.ఈ సందర్భంగా పట్టు పురుగుల పెంపకాన్ని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వార్షలతో రైతులు భారీగా నష్టపోయారని సుమారు రెండు లక్షల వరకు నష్టపోయా రని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం 50 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేసారు రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ దసలీ గ్రుడ్లు ఉచితంగా అందించాలని అన్నారు.ఈ కర్యక్రమంలో బిజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కు మార్, నాయకులు కన్నెబోయిన ఐలయ్య యాదవ్, చాగర్ల రవిందర్, దడిగెల వెంకటేష్, కొక్కు రాకేష్, పోచయ్య, రాకేష్ దసలి పట్టు రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జిల్లా విద్యాధికారి దక్షిణామూర్తి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను గురువారం జిల్లా గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన డిఇఓ మాట్లాడుతూ ప్రజలలో సామాజిక రాజకీయ వైజ్ఞానిక చైతన్యాన్ని తీసుకురావడంలో గ్రంథాలయాలు ఎంతో తోడ్పడుతున్నాయని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలోనే కాకుండా అనేక ఉద్యమాలకు గ్రంథాలయాలు వేదికగా ప్రధాన పాత్ర పోషించాయని, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు పుస్తక పఠనం అనేది చాలా మెరుగైన పరిష్కార మార్గమని అన్నారు. ఓ మంచి పుస్తకం ఓ మంచి మిత్రులతో సమానమని, పుస్తకానికి మిత్రునికి అంతటి సాపత్యముంది, సన్నిహిత్యం ఉంది, సాహితీ బంధం ఉంది, మంచి మిత్రుడు అన్నవాడు స్నేహితుని అపకారం తలపెట్టడు, అలాగే పుస్తకం కూడా కీడు చేయదు ,విలువల నేర్పిస్తుందని, మార్గదర్శకంగా ఉంటుంది అన్నారు. విద్యార్థి దశలో చదివే పుస్తకాలే జీవితాన్ని నడిపిస్తాయని పిల్లలలో పెద్దలలో ప్రజానీకం అందరిలో పుస్తక పఠనం ఒక వ్యసనం గా మారాలని డిఇఓ సూచించారు. ఈ వారోత్సవాల సందర్భంగా మోక్షం గుండం విశ్వేశ్వరయ్య ట్రస్ట్ చైర్మన్ షేక్ జానీ 6కుర్చీలు, గ్రంథాలయ పాఠకుడు సాయికిరణ్ 3 కుర్చీలు ,ప్రకాష్ ఎలక్ట్రికల్ వీరన్న 4కుర్చీలు , గ్రంథాలయానికి వితరణ చేశారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో విజేతలకు డిఇఓ ప్రసంశాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత ,జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, మోక్షం గుండం విశ్వేశ్వరయ్య ట్రస్ట్ చైర్మన్ షేక్ జానీ, రిటైర్ లైబ్రేరియన్ గూడ నరేందర్, గ్రంథ పాలకులు జి విజేందర్ సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి భోగి యాదమ్మ, పుస్తక ప్రియుడు అబ్బ గాని భాస్కర్ , జంపాల నారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# కల్లాలు కలగానే మిగిలిపోయెనా...?

### రైతుల బాధలను పట్టించుకునేది ఎవరు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండల కేంద్రంలోని లక్నవరం పరిధిలో బుస్సాపూర్ చల్వాయి గోవిందరావుపేట సోములగడ్డ రంగాపూర్ బాలాజీ నగర్ దుంపెల్లిగూడెం పాపాయిపల్లి సంద్రగూడెం గాంధీనగర్ మొద్దులగూడెం పసర రాఘవపట్నం ఇప్పలగడ్డ గ్రామాలలో నర్సింహాల కాల్వ కింద కోటకాల్వ కింద శ్రీరాంపతి కాల్వ కింద వచ్చే నీళ్ల ద్వారా పండించడం జరుగుతుంది ఇదికాక మండల పరిధిలో వున్న దయ్యాలవాగు గుండ్లవాగు ద్వారా బోర్లు మోటార్లు ద్వారా ధాన్యాన్ని పండిచడం జరుగుతుంది సుమారు లక్నవరం కింద 8700 ఎకరాల ధాన్యాన్ని పండించడం జరుగుతుంది అలాగే వాగుల ద్వారా కాని బోర్లు ద్వారా సుమారు 5000 ఎకరాల ధాన్యాన్ని పండించడం జరుగుతుంది వచ్చిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నరు కొన్ని సంవత్సరాల కిందట కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని ఆరబెట్టేందుకు స్థలం ను కేటాయిస్తామని చెప్పడం జరిగింది ఎన్ని ప్రభుత్వాలు మారిని కూడా స్థలాన్ని కేటాయించకపోవడం రైతుల బాధను వ్యక్తం చేశారు రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టాలి అంటే ఖాళీ స్థలం కావాలని ఎక్కడైనా ఖాళీ గా వుండె స్థలంలో ఆరబెట్టాలి అంటే అ స్థలానికి కిరాయి అడుగుతున్నారని అట్టి స్థలం గుంతలు గుంతలుగా వుండడం దానిని తమ స్వంత ఖర్చులతో చదను చెయ్యించడం జరుగుతుందని వాపోయారు రోడ్ల మీద ఇరు వైపుల ధాన్యాన్ని ఆరబోస్తే రాత్రి పూట ప్రమదాలు ఎక్కువ జరుగుతున్నాయిని అన్నారు ఒక వేళ వర్షం పడితే నీరు స్తంభించడం వలన ధాన్యం తడిసిపోతుందని కనీసం టార్పిన్లు కుడా ఇ వ్వడం లేదని రైతుల బాధను వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా రైతుల బాధను అర్థం చేసుకోని కళ్ళాలను ఏ ర్పాటు చేయ్యాలని రైతులు ప్రభుత్వంను కోరడం జరిగింది.

# లక్ష్యాన్ని చేరుకోవాలంటే గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి

### ఎల్.విజయలక్ష్మి అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలంటే గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని జిల్లా ఆదరణ కలెక్టర్ విజయలక్ష్మి సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బహుమతి ప్రధానోత్సవం ముగింపు సమావేశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి ఫోటోకు పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థానంలో చేరుకోవాలంటే వారి యొక్క లక్ష్యాలను చేరుకోవాలంటే వారి తరగతి పుస్తకాలతో పాటు గ్రంథాల యంలో పుస్తకాలు చదివి విజ్ఞాన సంపాదించుకొని లక్ష్యాన్ని చేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఇంజనీర్ కావాలన్నా, డాక్టర్ కావాలన్నా, లాయర్ కావాలన్నా, ఇంకా ఏ రంగాన్ని ఎంచుకోవాలి అన్న కూడా గ్రంథాలయాలు విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి ఉపయోగపడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఇఓ రాజేందర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తిరుపతి, స్రవంతి, శ్రీకాంత్, గ్రంథాలయ సిబ్బంది చంద్రమౌళి, శారద, రజిత, భాగ్యలక్ష్మి, రాణి, శ్రీనివాస్, ప్రభాకర్, రమేష్, మంజుల, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సును ఢీ కొట్టిన కారు

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో నిజాతీయా ప్రధాన రహదారి మోరంచ బ్రిడ్జి సమీపంలో గురువారం ఆర్టీసి బస్సు కు అతివేగంగా వచ్చినా కారు డీ కొట్టింది. దీంతో పెను ప్ర మాదం తప్పింది. ఆర్టీసి డ్రైవర్ చేల్పూరి స్వామి తెలిపిన వివరాల ప్ర కారం భూపాలపల్లి నుండి ఉదయం TS 25Z 0010 నంబరు గల ఆ ర్టీసి బస్సును భూపాలపల్లి నుండి హన్మకొండకి జాతీయ రహదారి లో నడుపుకుంటూ వెలుతున్న క్రమంలో మోరంచ వాగు బ్రిడ్జ్ సమీపము లో పరకాల నుండి భూపాలపల్లి వైపు అతివేగంగా వచ్చిన TS 03 EW7188 నంబరు గల ఎస్ క్రాస్ కారు బస్సు కుడి వైపు న బలంగా ఢీ కొనడం తో బస్సు కుడి వైపు వెనుక భాగం ధ్వంసం అయినట్లు తెలిపారు. కారులో అయిదుగురు వ్యక్తులు ఉన్నారని ఎవరికి ఎలాంటి గా యాలు కాలేదన్నారు. కార్ డ్రైవర్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ట్లు తెలిపారు.

# చిన్ననాటి స్నేహితునిడి ఆర్థిక చేయూత

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రానికి చెందిన చేను మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మొగిలి చిన్ననాటి స్నేహితులు 198990 పదవ తరగతి పూర్వ విద్యార్థులు గురువారం ఆర్థిక చేయూతనందించారు. మొగిలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాళ్ల రంగయ్య, నాగపురి శ్రీనివాస్ గౌడ్, దుర్గం రవీందర్ గౌడ్, ఎం అన్నపూర్ణ, ఝాన్సీ, తిరుపతిరెడ్డి, రాందేవ్, కట్టంగూరి రాజగోపాల్ రెడ్డి, బొడిగ సదయ్య గౌడ్, ఒల్లాల రాంబాబు గౌడ్, ల్యాదల్లా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి సరస్వతి ఘాట్ వద్ద పారిశుద్ధ్య పనులు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని త్రివేణి సంగమం సరస్వతీ పుష్కర ఘాట్ వద్ద గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మిక సిబ్బంది పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. తీరం వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాలు, వ్యర్థాల ను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బ ంది, పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి పెట్టుబడి సాయం పిఎం కిసాన్ పథకం

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో మధ్య తరగతి రైతు కుటుంబానికి పెట్టుబడే విధంగా పెట్టుబడి సాయంగా అందించే కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాల్లోకి విడుదల(జమ) చేయడం రైతులకు ఏంతో ఆనందాని ఇచ్చిందని ములుగు జిల్లా బీజేపీ కార్యదర్శి లింగంపెల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి రైతులకు పెట్టుబడి సాయంగా బీజేపీ ప్రభుత్వం భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పిఎం కిసాన్ పథకం రైతులకు ఓక మంచి వరం అని దీనిని రైతులు యాసంగి పంటకు పెట్టుబడి పెట్టుకొని అధిక రాబడి వచ్చే విదంగా పంటలు పండించి రైతు కుటుంబం అభివృద్ధి బాటలో నడువాలని దేశానికి వెన్నుముకలైన రైతులను కాపాడుకోవాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని ప్రధాని మోడీ ఆకాంక్ష దానికి అనుగుణంగా అన్నదాతలకు వర్తించే పిఎం కిసాన్ పథకం చరిత్రలో నిలుస్తుంది అని బీజేపీ జిల్లా కార్యదర్శి లింగంపెల్లి శ్రీనివాసరావు అన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అర్హులకు అన్యాయం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**బిఆర్ఎస్ ప్రభుత్వంలో భాస్కర్ గడ్డలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అర్హులకు అన్యాయం జరిగిందని, లబ్ధిదారుల లిస్టు మార్చి రహస్యంగా అనర్హులకు పంపిణీ చేయడం సిగ్గుచేటని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యా లయంలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, భూపాలపల్లి పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పంపిణీ కార్యక్రమంలో గతంలో ఎంపిక చేసిన లబ్దిదారుల పట్ల పోలీస్ అధికారులు వ్యవహరించిన తీరును బిఆర్ఎస్ పార్టీ తరుపున ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. లబ్దిదారులు మాకు ఇండ్లు రాలేదని ప్రశ్నిస్తే పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి లో చెట్టు కింద నిల్చోబెట్టి వారిని నేరస్తుల్లాగా చూడడం దారుణం అన్నారు. గతంలో మా నాయకులు గండ్ర వెంకట రమణా రెడ్డి, ఎంపికైన లబ్ది దారుల వివరా లను మున్సిపా లిటీ కార్యాల యంలో నోటీస్ బోర్డులో అంటించి ప్రజల అభ్యంత రాలను కోరిన తరువాత వాటిని పరిగణలోకి తీసుకున్న తరువాతనే లబ్ది దారులకు ఇళ్ళను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులు దొంగలాగా రహస్యంగా పోలీస్ బందోబస్తు నడుమ డబుల్ అత్యంత దారుణం అన్నారు. ప్రభుత్వం నిబంధనలను ఎల్ 1, 2, 3 కేటగిరి జాబితా చేసి వాటిని విస్మరించి డబ్బులు తీసుకుని కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన పేర్లను లబ్ధిదారులుగా గుర్తించారని వారు ఏద్దేవా చేశారు. విషయం పై పూర్తి బాధ్యత జిల్లా కలెక్టర్, జిల్లా అడిషనల్ కలెక్టర్, పీడీ, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ బాధ్యత వహించాలని, ఈ తప్పిదం రానున్న ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్పుతారని, నిరుపేదలబ్దిదారుల పక్షాన పోరాడుతాం, కోర్టును ఆశ్రయించి న్యాయం జరిగే వరకు పోరాడతామని, ప్రజలను వంచించే చర్యలను మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అసంపూర్తి రోడ్డు పనులు తక్షణమే పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండలంలో అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్డు పనులను తక్షనమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రం లోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సంధర్భంగా స్థానిక పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు ఏండ్లు గడుస్తున్న అభివృద్ధి శూన్యమని అన్నారు.మండల కేంద్రం నుండి బేగంపేట,వడ్లూర్,కల్లెపల్లి,పోతారం, తదితర గ్రామాలకు సరైనా రోడ్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆసహనం వ్యక్తం



చేవారు.స్థానిక ఎంఎల్‌ఏ ప్రజలకు ఇచ్చిన హమీలను మరచి కాలయాపన చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా స్థానిక ఎంఎల్‌ఏకు చిత్తశుద్ది ఉంటే తక్షనమే అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్డు మరమ్మతులను పూర్తి



చేయాలని లేని యెడల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్య్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. గుప్తా,శేఖర్ బాబు,తిరుపతి రెడ్డి,మోహన్,లక్ష్మారెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మెరిసిన మెరీడియన్ విద్యార్థి

## జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్న లలిత్‌కుమార్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా గ్రంథాలయం 58వ వారోత్సవాల సందర్బంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో సిద్దిపేట పట్టణంలోని మెరీడియన్ పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి లలిత్‌కుమార్‌కు ద్వితీయ బహుమతి గెలుపొందాడు. లలిత్‌కుమార్‌ను పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి,రాజా వెంకట్‌రెడ్డి,ప్రిన్సిపాల్ మహేందర్‌లు అభినందించారు.

# వరి కొయ్యలు తగలబెటోద్దు



**ప్రజాపక్షం/నర్సాపూర్:** వరి కొయ్య కల్లాన్ని తగలబెట్టవద్దని గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని ఖాజిపేట్ గ్రామంలో మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరి కొయ్య కల్లాన్ని తగలబెట్టడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు పోషకాలు నాశనమవుతాయన్నారు. నేలలోని వాన పాములు, సూక్ష్మ జీవులు వెడితో చనిపోతాయని, వాయు కాలుష్యం పెరిగి కార్బన్ ఉద్గారాలు వాతావరణ మార్పులకు దారితీస్తాయని అన్నారు. కోత తర్వాత వరి కొయ్యను కాల్చకుండా ఉంచాలని పొలంలో నీరు వేసి ట్రాక్టర్ తో దున్ని నట్లయితే వరిగడ్డి కుళ్ళి పంటకు సేంద్రియ అందుతుందని తర్వాత నాటు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అమూల్య, సౌమ్య, షబ్రిన్, మధులిక, రక్షిత, నందిని, హేమ బిందు, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి:ఎంపిడిఓ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండలంలోని అన్ని గ్రామాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జగదేవ్‌పూర్ ఎంపిడిఓ రాంరెడ్డి ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉఫాది హామీ పనులపై ఆయా శాఖల అధికారులతో సమిక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉఫాది హామీ పనులను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ శైలజ,ఎంపిఓ ఖాజా మొహినొద్దీన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తాం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** భారత్ గ్యాస్ వినియోగదారులకు మెరుగైన సేవలంధించడమే రత్నశ్రీ భారత్ గ్యాస్ లక్ష్యమని డీలర్ సంజయ్‌గుప్తా అన్నారు. గురువారం జగదేవ్‌పూర్‌లో రత్నశ్రీ భారత్ గ్యాస్ 17వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ గ్యాస్ అందిస్తున్న సేవలు, రాయితీలపై వినియోగదారులకు వివరించారు. అనంతరం సంజయ్‌గుప్తా మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా జగదేవ్‌పూర్ కేంద్రంగా గజ్వేల్ నియోజకవర్గంలోని మండలాల గ్యాస్ వినియోగదారులకు భారత్ గ్యాస్ సకాలంలో అందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల శ్రీ పథకం కింద ఉచితంగా గ్యాస్ కనేక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వినియోగదారులకు ఏమైన ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాల కృష్ణ, సాహెల్‌దుబే, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టు ప్రదర్శన



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఓటర్ జాబితా ప్రతులను మండలంలోని పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను గురువారం అన్ని పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించినట్లు ఎంపిడిఓ రాంరెడ్డి తెలిపారు. ఓటరు జాబితా సవరణ చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

# అనుమతి లేని ఇసుక

## టిప్పర్ పై కేసు నమోదు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఓ టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నిజాంపేట మండలం నస్కల్ గ్రామ శివారులో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్, డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రాజేష్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను అందజేయాలి

## మెదక్ ఆర్డీఓ రమాదేవి

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లాలోని మెదక్ అసెంబ్లీ (34) నియోజకవర్గంలోని రాజకీయ పార్టీలన్నీ బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను అందజేయాలని మెదక్ ఆర్డీవో రమాదేవి సూచించారు. గురువారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిదులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియోజకవర్గంలో 278 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని ప్రతి పోలింగ్ బూత్ కు ఒక బూత్ లెవెల్ ఏజెంట్ ను అన్ని పార్టీలు నియమించి ఆ పంపిచాల్సి జాబితాను వెంటనే సమర్పించాలని సూచించారు. ఆ జాబితాను ఎన్నికల కమి



షన్ కు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఏవో బలరాములు, సిబ్బంది ప్రశాంత్ రెడ్డి, రాజశేఖర్ నాయకులు బీజేపీ పార్టీ ప్రభుదేవా, కాంగ్రెస్ నేతలు పవన్, నవీన్ బీఎస్పీ సిద్దిరాములు హాజరయ్యారు.

# లక్కీ డ్రా స్కీం పేరుతో డబ్బులు వసూలు చేసిన ఇద్దరిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** లక్కీ డ్రా పేరుతో అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తూ కూపన్లు అమ్ముతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు జగదేవ్‌పూర్ ఎస్ఐ తెలిపారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని ధర్మారం గ్రమానికి చెందిన బత్తుల క్రాంతి కొండపోచమ్మ దేవాలయం వద్ద తనకు సంబందించిన 120 చదరపు గజాల ప్లాట్ ఆరు లక్షల విలువ చేస్తుందని నమ్మించి కేవలం రూ.5వందలు ఇచ్చి కూపన్ కొనుగోలు చేసి లక్కీ డ్రా తీస్తే ఎవరి పేరు వస్తే వారి పేరున రిజిస్టేషన్ చేస్తానని చాలా మంది వద్ద రూ. 500లు తీసుకోని కూపన్లు జారీ చేసినట్లు తెలిపారు. ఈ తతాంగాన్ని ఇన్‌స్ట్రాగాం, తదితర సోషల్ మిడియాలో ప్రచారం చేసినట్లు తెలిపారు. అలాగే జగదేవ్‌పూర్‌కు చెందిన ఎస్‌డి కలీమ్ కూడ తనకు సంబంధించిన 195 గజాల స్థలంలో గల ఇంటిని రూ. 1499లకే సొంతం చేసుకోవచ్చని కూపన్లు జారి చేసి సామాజిక మాధ్యామాల ద్వారా ప్రచారంతో పాటు కరపత్రాలు పంపిణీ చేశారు. కూపన్ల పేరుతో డబ్బులు వసూలు చేయడం ప్రైజ్ చిట్స్ స్కీం, డబ్బు సర్క్యూలేషన్ స్కీం యాక్ట్ ప్రకారం నేరం కావడంతో ఈ ఇద్దరిపై గురువారం కేసు నమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ కృష్ణామూర్తి తెలిపారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎఐసిసి జాతీయ కోఆర్డినేటర్

**ప్రజాపక్షం/పాపన్నపేట:** అమ్మవారి దయ ప్రజలందరిపై ఉండాలని , అమ్మవారిని కోరుకున్నట్లు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ పి.వి రవి శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల అమ్మవారి క్షేత్రానికి వారు చేరుకోగానే ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పాపన్నపేట మాజీ ఎంపీపీ చందనా ప్రశాంత్ రెడ్డి తో కలిసి ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన రామిండ్ల యాదగిరి వయసు 35 సంవత్సరం బుధవారం రోజున అకస్మాత్తుగా హార్ట్ స్ట్రోక్ రావడం వల్ల మృతి చెందాడు. మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ బిఆర్ఎస్ నాయకులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో మృతిని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ కుటుంబానికి ఎలాంటి సహాయం కావాలన్నా మేము అండగా ఉండి ఆదుకుంటామని తెలిపారు. నియోజకవర్గం లోఎవరికి ఆపద వచ్చిన నేనున్నానంటూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న కంటరెడ్డి తిరుపతిరెడ్డికి టిఆర్ఎస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ఎక్కడ ఏ చిన్నపాటి కష్టం ఎవరికైనా వచ్చిన వెంటనే స్పందించి తనకు తోచిన విధంగా ఆర్థిక సహా



యాన్ని అందజేస్తున్న తిరుపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దుర్గయ్య, ఎల్లం యాదవ్, మంగలి నరసింహులు, ఎండి హబీబ్, మెట్టు లింగం, మెట్టు బాలయ్య, మెట్టు రాజు, పంగ రాజు, మన్నె రవి, బాల నర్సు పాల్గొన్నారు.

# ధాన్యం లారీవెంటనే రైస్ మిల్‌లో కాళీ చేయాలి

## డీఎస్ఓ నిత్యానందం

**ప్రజాపక్షం/కొల్చారం:** రైతు పండించిన వారి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని డిఎస్ఓ నిత్యానందం స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని తేమశాతం రిశీలించి కొనుగోలు చేయాలన్నారు. న్యం లారీలు వెంటవెంటనే రైస్ మిల్లులో ఖాళీ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం రైతుల ధాన్యం వరస క్రమం బుక్కును పరిశీలించారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో గురువారం అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్ప దేవాలయ నిర్మాణ ప్రదేశంలో కన్నె స్వామి పంజా విజయ్ కుమార్ పద్మ,ల కుమార్తె సంజన పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని గురుస్వామి బజార్ రంజిత్ గౌడ్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిజాంపేట మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం కంకణబద్ధులం అవుతున్నామన్నారు. కన్నె స్వామి పంజా విజయ్ కుమార్ సహకారంతో షెడ్డు నిర్మాణానికి ముందుకు రావడం శుభ పరిణాయమని వారికి వారి కుటుంబ సభ్యులకి అయ్యప్ప కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో




అయ్యప్ప గురు స్వాములు లాయర్ జనార్ధన్ రెడ్డి, నవీన్ రెడ్డి, విరమల్లు బాలకృష్ణ, యాద గౌడ్, దేశెట్టి సిద్ధ రాములు, నాయిని వెంకటేశం, రామచంద్రం, బాల్ రెడ్డి, వినోద్, బిక్షపతిగౌడ్, రమణ, ప్రణయ్ గౌడ్, ధనంజయ, నరేష్ గౌడ్, తిరుపతి రెడ్డి, రాజి




రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపి గౌడ్,మధు గౌడ్,గ్రామస్తులు పంజా మహేందర్, చల్మేటి నరేందర్, రెడ్డి శెట్టి రవీందర్, మావురంరాజు,శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# సి.సి.ఐ పత్తి రైతుల పట్ల తప్పుడు నిర్ణయాలు మానుకోవాలి

### సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సీసీఐ పత్తి రైతుల పట్ల తప్పుడు నిర్ణయాలను మానుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ సీసీఐ తాజా నిర్ణయం ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల పత్తి కొనుగోలుకు పరిమితం చేయడాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ఓ ప్రకటనలో వ్యతిరేకించారు. పత్తి కొనుగోలుకు ముందు స్లాట్ బుకింగ్ నిబంధనను వెంటనే తీసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. మూడు జీన్నింగ్ మిల్లులు ఒకే సారి ప్రారంభించి పత్తి కొనుగోలు చేయాలని కోరారు. కొత్తనిబంధనలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు హరిగోస పెడుతున్నాయన్నారు రైతులకు నష్టం కలిగించే నిబందనలు ఎత్తివేసి రైతులకు మేలు చేసే నిబంధనలు అమలు చేయాలని ఆయన కోరారు. సీసీఐ పత్తి రైతుల పట్ల తప్పుడు నిర్ణయాల మానుకోవాలని సూచించారు. సాగు చేసిన కాలం మొదలు అక్టోబర్ వరకు వర్షాలు ,వరదలు కారణంగా తెగుళ్లు ,కాయ నల్లగా మారడం ,పత్తి కారిపోవడం లాంటి సమస్యలతో రైతులు సతమతయ్యారని ఆవేధన వ్యక్తం చేశారు. పంటను కాపాడుకోవడానికి సర్వం ధారపోశారని పెట్టుబడులు పెరిగాయన్నారు. యూరియా ధర పెరిగినా వెకాడలేదని దిగుబడులు వచ్చే సరికి సరికొత్త సమస్యలు పత్తి రైతును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని ప్రకటనలో పేర్కొన్నారు. ఎకరానికి కేవలం 7 కింటాళ్ల పరిమితి అధిక దిగుబడులు సాధించిన రైతులకు నష్టం కలిగిస్తుందన్నారు. గతంలో 12 కింటాళ్ల వరకు కొనుగోలు చేయాలనే నిబంధన ఉండేదని దీనిని తగ్గించడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తిలో తేమ శాతం పెరిగిందని ,8 నుంచి 12 శాతం లోపు తేమ ఉంటేనే పత్తి కొనుగోళ్లు చేపడుతామని సీసీఐ నిబంధనలు పెట్టడం సరికాదని ఇది ముమ్మాటికి ధళారులు,ప్రైవేట్ వ్యాపారులకు లాభం చేకూర్చేందుకేనని ఆయన మండిపడ్డారు.



పత్తిలో తేమ శాతం 20 వరకు ఉన్నా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తి అమ్మాలనుకునే రైతులను మరింత ఇబ్బంది పెట్టేందుకే కపాస్ ,కిసాన్, యాప్ అనే కొత్త నిబంధన తీసుకురావడంతో రైతులు పత్తి అమ్ముకోలేని పరిస్థితి వచ్చిందని ఈ యాప్ వినియోగంపై రైతులకు ఏ మాత్రం అవగాహన లేదన్నారు. పత్తి అమ్ముకునేందుకు రైతులు వేలాది రూపాయలు వాహనాల కోసం ఖర్చు పెటాల్సి వస్తుందని రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తున్నదని ఆవేధన చెందారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను హరిగోస పెడుతున్న నష్టం కలిగించే నిబంధనలు ఎత్తి వేసి రైతులకు మేలు చేసే నిబంధనలు అమలు చేయాలని ప్రకటనలో కోరారు.

# గీతంలో ఉల్లాసంగా కేక్ మిక్సింగ్ వేడుక

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం ఉత్సహాభరతమైన ,ఆనందకరమైన కేక్ మిక్సింగ్ వేడుకతో పండుగ సీజన్ ను స్వాగతించింది. క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా పీలిప్ నేతృత్వంలో అతిథ్య విబాగం నిర్వహించిన ఈ కార్యక్రమం క్రిస్మెస్ యొక్క వెచ్చదనం స్పూర్తిని జరుపుకోవడానికి వివిధ విభాగాలకు చెందిన విద్యార్ధులందరనీ ఒక చోటచేర్చింది. ప్రపంచ వ్యాప్తంగా గౌరవించబడే సంప్రదాయమైన కేక్ మిక్సింగ్ వేడుక ఆశ ,ఆనందం, కొత్త ప్రారంభాలను సూచిస్తుంది. గీతంలో ఈ వేడుక ఒక పాక శాస్త్ర ఆదారానికి మించి జరిగింది. ఎండిన పండ్లు ,గింజలు (నట్స్) సుగంధ ద్రవ్యాలు వివిధ రసాల ఉల్లాసమైన మిశ్రమంలో పాల్గొనడానికివిద్యార్ధులు ఆద్యాపకులు సిబ్బంది చేతులు కలిపారు. కృతజ్ఞతల ఐక్యతను ప్రతిబించించే గొప్ప పండుగ కేక్ లను తయారు చేయడానికి ఈ మిశ్రమాన్ని కొన్ని వారాల పాటు ఊరబెడతారు. సమాజం భావోద్వేగం ,భాగస్వామ్యం యొక్క ఆనం



దాన్ని ఈ వేడుక సూచిస్తుంది. అని అంబికా పీలిప్ అభిప్రాయపడ్డారు. కేక్ అనేది ప్రేమతో తయారు చేసిన తినదగిన పదార్థం ఐక్యత, స్నేహం, పండుగ ఉత్సాహాన్ని ఈ వేడుక ప్రతింబిస్తుందని ఆమె తెలిపారు. ఈ కేక్ మిక్సింగ వేడుక ద్వార ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలను అదికారికంగాప్రారంభించటల్లయింది. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు కులపతి ప్రోఫెసర్, డిఎస్‌రావు, ప్రోఫెసర్ నీ ఆర్ శాస్త్రీ డైరెక్టర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ,డీస్ కోర్ ఇంజనీరింగ్ వివిధ విభాగాదిపతులు అద్యాపకులు విద్యార్థులు తదితరులు అతిథ్య బృందం తోపాటు ఉత్సాహకంగా పాల్గొన్నారు. మొత్తం మీద ఇది వేడుకల స్పూర్తిని పెంచడమే కాక ఈ సీజన్ లోని చిరస్మరణీయమైన కార్యక్రమంగా నిలిచిపోయింది .

## మీసేవ కేంద్రాల్లో అదనపు చార్జీలు వసూలు చేయవద్దు

**ప్రజాపక్షం/కొండాపూర్ :** ఆన్లైన్ సేవల వినియోగంపై వినియోగదారుల వద్ద అదనపు చార్జీలను వసూలు చేయకూడదని కొండాపూర్ తహసీల్దార్ అశోక్ మీసేవ నిర్వాహకులకు సూచించారు.



గురువారం మల్కాపూర్ చౌరస్తాలో నిమీ సేవ కేం ద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు భూ రికార్డులు కుల, ఆదాయ ,నివాస, ద్రు వీకరణ దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఆర్జీదారులు దరఖాస్తు చేసిన వెంటనే సంబందిత శాఖలకు పార్వర్డ్ చేసిసకాలంలో ఆర్జీదారులకు సర్టిపికేట్లను అందజేయాలని సూచించారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** బిహెచ్‌ఈఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి ఆద్వర్యంలో న్యూడిల్లీలోని బిహెచ్ ఈ ఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి సధాశివమూర్తి ఎఐటియుసి జాతీయ నాయకులు ఎకేదాస్ సంగారెడ్డి జిల్లా అద్యక్ష కార్యదర్శులు ఎం ఏ రెహమాన్ వెంకటరాజ్యం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సంయుక్తంగా మాట్లాడుతూ బిహెచ్‌ఈఎల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికి కేంద్ర ప్రభుత్వ జీవోల ప్రకారం వేతనాలు ఇవ్వాలని కార్మికులందరికి ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ గ్రాడ్యూటీ తదితర చట్టబద్ధమైన సౌకర్యాలను కల్పించాలని రామచంద్రపురం బిహెఛ్ ఎల్‌లో పనిచేసి కాంట్రాక్టు కార్మికుకలు టౌన్షిప్ లో కార్మికులకు నివసించడానికి క్యార్టర్స్ కేటాయించాలని గత 20,30 సంవత్సరాలు నుండి బీహెచ్‌ఈఎల్‌లో పర్కర్గు పనిచేస్తున్నప్పటికి నేటికి కార్మికులందరికి ఆరకొర ఆన్పకిల్డ్ వేతనాలు అందిస్తున్నారు.

# బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి

### మండలవిద్యాశాఖ అధికారి మొగిళి చంద్రమౌళి

**ప్రజాపక్షం / వేలేరు :** బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని మండల విద్యశాఖ అధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి అన్నారు గురువారం వేలేరు మండలకేంద్రంలో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇంచార్జ్ డిఇఒ వెంకట్‌రెడ్డి,హనుమకొండ జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆదేశాల మేరకు వేలేరు మండలకేంద్రంలోని జిల్లాప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ ఆద్వర్యంలో బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి అనే కార్యక్రమాన్ని ప్రారంబించారు,ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం 6,నుండి19సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు బడిలో ఉండాలని ఈవయసు కలిగిన పిల్లలు పాఠశాలలోనే ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో ఎంఇఒ చంద్రమౌళి,ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య,ఉపాధ్యాయులు శ్రీదేవి,సిఆర్‌పిలు మొగిళిచెర్ల శ్రీనివాస్,వెంకటేష్,మహిళాసంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణం లోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్ లో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్, ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ (ప్రపంచ) బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల పైన అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల కరెస్పాండంట్ పాశికంటి రమేష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథి గా షీ టీం ఎస్ఐ స్వాతి పాల్గొని ప్రసంగించారు. బాలల హక్కులు సంపూర్ణం గా కాపాడబడినప్పుడే బాలలు స్వేచ్ఛగా ఎదిగి అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తారన్నారు. చదువు, స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ లాంటి బాలల హక్కులను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. బాలల హక్కుల్ని కాల రాయకండి, బంగారు బాల్యాన్ని బలి చేయవద్దన్నారు. బాలల హక్కులకు ఏమాత్రం భంగం కలిగినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100 టోల్ ఫ్రీ నెంబర్స్‌కి ఉచిత కాల్స్ ద్వారా సమాచారం అందించి బాలల హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామి, కన్స్యూమర్ ఫోరమ్ విజలెన్స్ కమిటీ మెంబెర్ నాగెల్లి సారంగం గౌడ్, షీటీం హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య, హోమ్ గార్డ్స్ రమేష్, కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది నవిత, మీన, దామోదర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్ల దోపిడీని అరికట్టాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంధా నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట డివిజన్‌లోని ప్రైవేట్ హాస్పటల్లో డాక్టర్స్ యజమాన్యం పేద, మధ్యతరగతి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు ఆరోపించారు. గురువారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నర్సంపేట రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో డిప్యూటీ తాహాసిల్దార్ కిరణ్ కు అందజేశారు. ఈ సందర్భంగా అడ్డూరి రాజు మాట్లాడుతూ నర్సంపేట చుట్టుపక్కల మండలాలకు చెందిన గిరిజనులను, దళితులు వెనుకబడ్డ వర్గాలకు చెందినవారు ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్తే వారి దగ్గర వివిధ రూపంలో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. కాన్పుకు నార్మల్ ఆపరేషన్ కోసం రూ.18,000లు తీసుకోవాలని నిబంధన ఉండగా దానికి విరుద్ధంగా రూ.35 వేల నుండి రూ. 40 వేల వరకు ఆఫరేషన్లు చేసిన దానికిందనే తీసుకుంటున్నారని ఆరోపించారు. అదే కాకుండా వివిధ ఆపరేషన్లకు కూడా లెక్కలేనన్ని రూపాయలు దండుకుంటున్నారని అన్నారు. అడిగినంత ఫీజు ఇవ్వకపోతే ప్రజల ప్రాణాలు గాలిలో కలిసే విధంగా డాక్టర్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వీటన్నిటికీ ప్రధానంగా జిల్లా హెల్త్ అధికారి డిఎంహెచ్వో వారి ప్రోత్బలంతోటే నర్సంపేట ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్స్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా డిఎంహెచ్ఓ పూర్తిస్థాయిలో దృష్టి సారించి అధికంగా ఫీజులు తీసుకునే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మాస్ లైన్ ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. టియుసిఐ జిల్లా నాయకులు బానోత్ జవహర్‌లాల్ నాయకులు జగన్, యాకయ్య, చందు, మోహన్ పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది

సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు
బి.నాగేశ్వరావు



**ప్రజాపక్షం/గుమ్మడిదల :** సిఐటియు ఆధ్వర్యంలో గురువారం గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు దర్నా నిర్వహించి కమీషనర్‌కు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. వచ్చే పదహారు వేల ఆరువందల వేతనం సరిపోవడం లేదన్నారు. మున్సిపల్ ఏర్పడి 11 నెలలు పూర్తివుతున్న నేటి వరకు యూనిఫామ్ లు చెల్లించలేదని అన్నారు. పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించిన ఎ ఒక్క కార్మికునికి ఉపయోగపడడం లేదని అన్నారు. విధి నిర్వహణలో కార్మికునికి కాలు విరిగితే ఏ ఒక్క అధికారి నేటి వరకు పట్టించుకునలేదన్నారు. అందుకోసం మున్సిపల్ అధికారులు ప్రతి కార్మికునికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ ఉన్న కాలం నుండి మున్సిపల్ వరకు విదులు నిర్వహిస్తున్నారన్నారు. అందుకోసం అందరికి ఉద్యోగ భధ్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సబ్బులు నూనెలు,బెల్లం, ప్రతి సంవత్సరం వచ్చే రైస్ కోట్సమయానికి ఇవ్వాలని అన్నారు. మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని బడ్జెట్లో తగిన నిధులు కేటాయించుకపోవడంతో అనేక సమస్యలు పెండింగ్‌లోనే ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా నాయకులు రవీందర్, గుమ్మడిదల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అద్యక్షులు ఆనంద్‌రెడ్డి, కోశాధికారి వీరేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్ ,ప్రధాన కార్యదర్శి మహేష్, సలహదారులు రమేష్, లింగమ్మ, కిషన్, అమ్మ, కవిత, చంద్రయ్య, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అభివృద్ధి జరగలేదు

టిజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని
కలిసిన అంకెన్ పల్లి గ్రామస్థులు

**ప్రజాపక్షం/సదాశివపేట :** తెలంగాణ మౌలిక సదుపాయల పరిశ్రమల శాఖ సంస్థ టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అంకెన్ పల్లి గ్రామంలో గత 10 సంవత్సరాల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సరైన అభివృద్ధి జరగలేదన్నారు. అంకెనపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల ముయంగా మారి 10 సంవత్సరాలు గడిచిన బిఆర్ఎస్ హయాంలో మా గ్రామానికి రోడు శాంక్షన్ అయినా వేయలేదన్నారు. రోడ్డు చాల గుంతలా మయంగా మారటం వల్ల గ్రామానికి రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు. గర్భిణీలకు స్కూల్ కాలేజ్‌కి వేళ్లేవారికి చాలా ఇబ్బంది పడుతున్నారన్నా స్కూల్ బస్సులు రావటానికి కూడా నిరకరిస్తున్నారు. ఈరోడ్డు పైన ఆక్సిడెంట్స్ కూడా జరిగాయని మాగ్రామ ప్రజలుకు రోడ్డు విషయమై చాల భయాందోళనకు గురవుతున్నారని వివరించారు. మాగ్రా పంచాయతీ పరిధిలో ఎంఆర్ఎస్ ఏన్నర్ కంపెనీలు ఉన్నప్పటికి ఏలాంటి ప్రయోజనం లేదని ఆవేధన వ్యక్తంచేసారు. మా అదికారులు ,పంచాయతీ సెక్రటరీ కూడా మాగ్రామాన్ని పట్టించుకోకుండా సరైన అభివృద్ధి చేయలేదన్నారు. మా గ్రామ రోడ్డు అభివృద్ధి విషయమై ప్రజా ప్రభుత్వం నుండి రోడ్డు వెడల్పు చేసి కొత్త రోడ్డు వేయటానికి నిధులు మంజూరు చేయగలరని చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని కలిసి వారుచాల సానుకూలంగా స్పందించి మా గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గానికి



ప్రభుత్వం నుండి అతి తొందరలో నిధులు మంజూరు అయ్యేలా చేస్తానని చెప్పడం జరిగింది. ఈ విషయమై గ్రామ అద్యక్షులు దావీదు యువజన కాంగ్రెస్ నాయకులు అవినాష్, ప్రవీణ్, మల్లేష్, కిరణ్ మేడంను గ్రామ ప్రజలు కలవడం జరిగింది.

# ఘనంగా ప్రపంచ బాలల హక్కుల దినోత్సవ వేడుకలు

మండల విద్యాధికారి శంకర్

**ప్రజాపక్షం/సదాశివపేట :** సదాశివపేట మండలంలోని నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎవ్రి రైట్ పర్ ఎవ్రీ చైల్డ్ అనే ఉద్దేశ్యంతో ప్రపంచ బాలలదినోత్సవం ( అంతర్జాతీయ భాలల హక్కుల దినోత్సవంను )ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థులకు వారి యొక్క హక్కులను గురించి ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్బంగ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి శంకర్ పాల్గొన్నారు. మండల విద్యాధికారి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల సంక్షేమం మెరుగుపరచడం వారిహక్కులను ప్రొత్సహించడం ,ప్రపంచ వ్యాప్తంగా పిల్లలో ఐక్యత అవగాహన పెంపొదించడమే ఈ రోజు యొక్క ముఖ్యఉద్దేశ్యమని అన్నారు.పిల్లలకు ఎవరైనా హాని కల్పిస్తే పెద్దలకు



చెప్పాల, 1098,100 లకు తెలియజేయాలని తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థులు మండల విద్యాధికారి శంకర్ ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. మండల విద్యాదికారి శంకర్ మాట్లాడుతూ నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాల అన్ని రంగాల్లోను ముందు వరుసలో ఉందని కొనియాడారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చక్కని టీఎల్ ఎంతో భోదన జరుపుతున్నారని పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని ఎస్ హెచ్‌విఆర్ జిల్లా ప్రాథమిక పాఠశాలలో స్థాయిలో మొదట అయిదు స్థానాలలో ఉందని ,పాఠశాలలో 97 శాతం హాజరు ఉందన్నారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు రామకృష్ణను ఉపాధ్యాయులు నవనీత,సునీత, సీఆర్పి రాజేశ్వర్ అంగన్వాడీ సిబ్బంది వైద్య సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పష్టత లేకుండా ఎన్నికలకు ఎలా?

న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్ విమర్శ

**ప్రజాపక్షం/నెక్కొండః** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బిసి వర్గాల హక్కుల కోసం పనిచేస్తున్న న్యాయవాది, బిసి నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్ చేసిన వాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా ఇచ్చిన హామీ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కానీ ఎన్నికల ముందరి హామీ, ఎన్నికల తర్వాతి చర్యల మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉందని రమేష్ యాదవ్ ఆరోపిస్తున్నారు. బిసిల ఆర్థిక..రాజకీయ ఎదుగుదలకు రిజర్వేషన్లు కీలకమైనవి, కానీ చట్టపరమైన బలహీనతలతో జీవోలు జారీ చేసి, కోర్టుల్లో ఓటమి పొందే విధంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని ఆయన వ్యాఖ్యానించారు. జీవో నెంబర్ 9 చట్టబద్ధతలేని నిర్ణయమా? సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొన్న 50 శాతం రిజర్వేషన్ పరిమితి ఉన్న నేపథ్యంలో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్రం సహకారం అవసరం. జీవో నెంబర్ 9ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయడం ఒక రాజకీయ ప్రదర్శన తప్పా చట్టపరమైన బలం లేదని రమేష్ యాదవ్ పేర్కొనడం గమనార్హం. బిసిల ఆశలను రెచ్చగొట్టి, చివరికి ఎలాంటి ఫలితం ఇవ్వని విధానాలను అమలు చేయడం, ప్రజలను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. ప్రభుత్వం నిజంగా రిజర్వేషన్లపై సీరియర్‌గా ఉంటే రమేష్ యాదవ్ సూచించిన ముఖ్యాంశం ముఖ్యమంత్రి అఖిలపక్ష నాయకులను, బిసి జేఏసిని వెంట తీసుకొని ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి రిజర్వేషన్లను పార్లమెంట్ షెడ్యూల్ 9లో చేర్పించాలని ప్రయత్నించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

# లీడ్ గ్రంథాలయంలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

ఆరికపూడి రఘు

**ప్రజాపక్షం/ నర్సంపేట:** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత ఆరికపూడి రఘు, గ్రంథాలయ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, నిర్వహకురాలు శోభారాణి హాజరై విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయడంతో పాటు వివిధ విభాగాల పుస్తకాల ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు. పుస్తకాల పాత్ర, చదువుతో వచ్చే జ్ఞానం, గ్రంథాలయాల ప్రయోజనాలు వంటి అంశాలపై అతిథులు ప్రత్యేకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేటి డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనం మనలో ఆలోచనశక్తిని, సృజనాత్మకతను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆరికపూడి రఘు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థుల్లో జ్ఞానాసక్తిని పెంచే వేదికలని, ప్రతీ విద్యార్థి వారానికి కనీసం ఒకసారైనా గ్రంథాలయాన్ని సందర్శించాలని సూచించారు. లీడ్ గ్రామీణ గ్రంథాలయాల రూపకర్త ఈకార్యక్రమంలో కాసుల రవికుమార్, లీడ్ లైబ్రరీ ప్రధాన నిర్వాహకురాలు శోభారాణి, మదర్స్ ల్యాండ్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మీర్యా తదితరులుపాల్గొన్నారు.

# ప్రతి మహిళకు చీరలు ఇవ్వాలి

బిఆర్ఎస్ మండల ఇన్‌చార్జీ నామాల సత్యనారాయణ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలు ఇవ్వాలని బిఆర్ఎస్ మండల ఇన్‌చార్జ్ నామాల సత్యనారాయణ, మండల కన్వీనర్ కోమాండ్ల గోపాల్‌రెడ్డిలు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట మండల కమిటీ సమావేశం మండల పార్టీ కార్యాలయం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఎలాంటి ఆంక్షలు లేకుండా 18 సంవత్సరం లు నిండిన ప్రతి మహిళకు చీరలు ఇచ్చారని, కాని ఇప్పుడు కేవలం మహిళ సంఘాలలో ఉన్న సభ్యులకు మాత్రమే ఇస్తామని చెప్పి చాలా మంది మహిళలకు చీరలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి ఒక్క మహిళకు చీరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు ఈర్ల నర్సింహరములు, మోతే పద్మనాభ రెడ్డి, బండారి రమేష్,మోటూరి రవి, కొడారి రవి, భూక్య వీరన్న, అల్లి రవి, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, జాటోతు బీమ్లా నాయక్ పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

శివాని ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ సుధీర్‌రెడిడ

**ప్రజా పక్షం/రాయపర్తి:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని బిల్లా శివాని ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బిల్లా సుధార్‌రెడ్డి అన్నారు. గురువారం రాయపర్తిలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బిల్లా శివాని ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు రూ. 15 వేల విలువ చేసే కబడ్డీ స్పోర్ట్స్ టీ షర్టులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారన్నారు. క్రీడల్లో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. గత పదేళ్లుగా బిల్లా శివాని ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌రెడ్డి, పీడీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్‌రావు, ఎండీ నయీం, గారె బిక్షపతి, మచ్చ రమేశ్, బొమ్మెర కల్యాణ్, ఎండీ అఫ్రోజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### రూ.18.39కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన

### వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం, తొర్రూరు :** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. మండలంలోని కంఠాయపాలెం, చెర్లపాలెం గ్రామాల్లో రూ.18.39కోట్లతో చేపట్టనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డిలతో కలిసి వరంగల్ ఎంపీ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ కావ్య మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ సంకల్పంతోనే గ్రామీణ ప్రజల వరద కష్టాలు తీరుతున్నాయని చెప్పారు. ప్రజలు, రైతులు వాగులు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారని, గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలు వంతెన నిర్మాణం చేపట్టాలని నాటి పాలకులకు, అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిధులు వెచ్చించి వంతెన నిర్మాణం పూర్తి చేయడంతో దశాబ్దాల కాలం నాటి సమస్యకు మోక్షం లభిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వరంగల్ మామునూరుకు విమానాశ్రయం తీసుకొచ్చానని, కాజీపేట రైల్వే డివిజన్ కళను సాకారం చేస్తున్నానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పంతో పేద ప్రజలకు సొంతింటి కల సహకారమైందన్నారు. గత ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకుండా పేదలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వం అందించే సన్న బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. 200యూనిట్ల ఉచిత విద్యుత్‌తో కరెంటు కష్టాలు తగ్గాయని అన్నారు. మహిళలు నయా పైసా ఖర్చు లేకుండా ప్రయాణాలు సాగించి సంతోషంగా ఉన్నారని అన్నారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అభ్యర్థన మేరకు 35ఏళ్ల తరువాత అమ్మమ్మ ఊరును చూసే అదృష్టం దక్కిందన్నారు. ప్రత్యేక ఎంపీ నిధులు కెటాయించి కంఠాయపాలెం గ్రామాభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు తెలపాలని కోరారు.

### పేదల కష్టాలు తీర్చిన ఘనత కాంగ్రెస్‌దే : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే రైతులు, పేదల కష్టాలు తర్చుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. గ్రామాల్లో వరదలు వచ్చినప్పుడు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి బ్రిడ్జీల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, వరంగల్ ఎంపీ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్నారని చెప్పారు. ఈఈ విద్యాసాగర్, ఏఈలు నరేశ్‌రెడ్డి, దయాకర్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, డీటీ నర్సయ్య, ఎంఈఓ బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, నాయకులు అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, పెరటి యాకూబ్‌రెడ్డి, మోకాటి వెంకన్న, యనమల శ్రీనివాస్, మందపురి కుమార్, ఎనగందుల శ్రీనివాస్, ఉపేందర్, వాసురెడ్డి, మహబూబ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ధర్మారపు నాగయ్య, సుధాకర్, మల్లయ్య, శ్రీధర్, రాజు, అనిల్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

# అప్పలరావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామంలో గురువారం ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేద్రాలు రైతుల ఆశలకు మరొక చిరునామాగా నిలిచాయి. మ్యాక్స్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కేంద్రాలను టిపిసిసి సభ్యులు సొంతిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ప్రారంభించారు. కేంద్రాన్ని ప్రారంభించిన నాయకులు మాట్లాడుతూ రైతు చెమట చుక్కకు విలువ ఇవ్వడం ప్రభుత్వపు మొదటి కర్తవ్యమని, నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి దేశాల మేరకు రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాలను గ్రామాలకు దగ్గరగా తీసుకువచ్చామని పేర్కొన్నారు. రైతులు ఎంత కష్టపడి పండించినా కోతకాలంలో దళారుల మోసాలకు గురయ్యే పరిస్తితి సంవత్సరాలుగా మారలేదని, ఇలాంటి కొనుగోలు కేంద్రాలు రైతుల భరోసాను పెంచుతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ధర కోసం ఆందోళన చెందే బదులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకునే చర్యలు ఇప్పటికే చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు



సాయికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, మాజీ ఉప సర్పంచ్ ఉడుగుల అశోక్, బీరం రమేష్, బోళ్ల కుమార్, బోలు రమేష్, ఆర్ఎఫ్ శ్రీను, బుద్దేటి శైలేందర్, మాలి బిర్రు యాకయ్య, వడ్డే వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకుడు షేక్ షబ్బీర్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా, వారి కు టుంబానికి పరామర్శలు తెలపడానికి నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్‌లు గురువారం షబ్బీర్ నివాసానికి చేరుకున్నారు. మృతురాలి పార్థీవ దేహానికి పుష్పాంజలి అర్పించిన నాయకులు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాంగ్రెస పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# ఆపరేషన్ ఖగార్‌ను వెంటనే నిలిపివేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**ప్రజాపక్షం /జనగామ :** హిడ్మాది ముమ్మాటికి పోలీస్ ఎన్‌కౌంటరే. ఆయనను పట్టుకొచ్చి కాల్చి చంపారు. మరో నేత తిరుపతిని సైతం ఎన్‌కౌంటర్ చేసే అవకాశం ఉంది. అందుకే ఆపరేషన్ ఖగార్‌ను నిలిపివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం జనగామలోని సిపిఎం కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్‌తో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పేదలు ఉన్నన్ని రోజులు వివిధ రూపాల్లో తిరుగుబాటు ఉంటుందన్నారు. మావోయిస్టు




లను కోర్టుల ముందు హాజరు పరిచే అవకాశం ఉన్నప్పటికి ఎన్‌కౌంటర్ల పేరుతో చంపుతుందని, ఏడుగురు మావోయిస్టులు చనిపోతే ఒక్క పోలీస్‌కు చిన్న గాయం కూడా ఎందుకు కాలేదని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి బిజెపి హత్యగా భావించాల్సి వస్తుందన్నారు.

# ప్రతి మహిళ పారిశ్రామిక వేత్తగా ఎదగాలి

### జిల్లా కలెక్టర్ రజ్వాన్ బాష షేక్

**ప్రజాపక్షం – జనగామ :** ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ (పిఎంఎఫ్ఎంఈ) పథకం కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు స్థాపనకు స్వయం సహాయక సంఘాల సభ్యులు ముందుకు వచ్చి ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడంతో పాటు మహిళలు పారిశ్రామికంగా రాణించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. పిఎంఎఫ్ఎంఈపై ఏపిఎం, సిసి, మండల సమాఖ్య పాలకవర్గం జీవనోపాదుల కమిటీ సభ్యులకు గురువారం కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం మనకు కావలసినవి ఎక్కడో తయారు చేసిన వాటిని కొనడం కంటే స్థానికంగా తయారు చేసిన, అందులో మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల మీద ప్రజలకు ఎక్కువ నమ్మకం ఉంటుందన్నారు. ఆహార ఉప్పత్తి ప్రాసెస్‌లో ఉన్న ఎస్‌హెచ్‌జి మహిళలకు మూల ధనం చిన్న పరికరాలు కొనుగోలుకు



40వేల వరకు సీడ్ క్యాపిటల్ ఇవ్వడానికి ఈ సంవత్సరం 400 ఎస్‌హెచ్‌జి మహిళలకు లక్ష్యంగా ఉందని, ఇంకా ఎక్కువగా ఏర్పాటు అయ్యేలా స్వయం సహాయ సభ్యులు ముందుకు రావాలన్నారు. వ్యక్తిగత ఆహార పరిశ్రమలు 200 వరకు లక్ష్యంగా ఉన్నాయని, వివిధ రకాల ఉత్పత్తులు నాణ్యమైనవి చేస్తే మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు.

## నెక్కొండలో వానాకాలం పంటల విస్తీర్ణం 26,956 ఎకరాలు

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలంలో ఈ ఏడాది వానాకాలం పంటల సాగు 26,956 ఎకరాలకు చేరుకోవడం వ్యవసాయరంగంలో మంచి పురోగతిని సూచిస్తోందని చైర్మన్ తహసీల్దారు వేముల రాజ్ కుమార్ తెలిపారు. పంటల విస్తీర్ణంపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని లైన్ డిపార్ట్‌మెంట్‌లైన వ్యవసాయ, ఇరిగేషన్, హార్టికల్చర్ విభాగాలతో కలిసి గురువారం నిర్వహించారు. తహసీల్దారు వేముల రాజకుమార్ మాట్లాడుతూ మండల వ్యవసాయ దిశలో ఈసారి రైతులు ప్రధానంగా పత్తి, వరి, మొక్కజొన్న పంటలను విస్రృతంగా సాగు చేశారని, నీటి లభ్యత, వర్షపాతం పరిస్థితులు, ప్రభుత్వ సహాయ పథకాలు, కలిసి రైతులకు మెరుగైన పరిస్థితులను కల్పిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎంపిఎస్ఓ కన్వీనర్ హనుమంతు నాయక్, మండల వ్యవసాయాధికారి నాగరాజు, ఇరిగేషన్ ఏఈఈ చందన, ఏఈవోలు రాజేష్, రఘులు పాల్గొని పంటల పురోగతి, నీటి విడుదల, సాగు సమస్యలపై చర్చించారు. మండలంలో రైతుల కోసం శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

## చుక్కా రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రముఖ విద్యావేత్త, ఐఐటీ రామయ్యగా సుపరిచితులైన గూడూరు గ్రామానికి చెందిన చుక్కా రామయ్య వందవ ఏట అడుగు పెట్టిన సందర్భంగా గురువారం హైధరాబాద్‌లోని చుక్కా రామయ్య నివాసంలో ఆయనకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వందేళ్ల చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన మన చుక్కా రామయ్య ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

### వ్యవసాయ బోరు బావుల కేబుల్ వైర్ చోరీ

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని రఘునాథపల్లి, వెల్ది గ్రామ శివారులోని 18 వ్యవసాయ బోరు బావుల కేబుల్ వైర్లను గుర్తు తెలియని దుండగులు అపహరించారు. గురువారం ఉదయాన్నే పొలాల వద్దకు వెళ్లిన రైతులకు కేబుల్ వైర్లు చోరీ జరిగినట్లు గుర్తించి ఆందోళనకు గురయ్యారు. దున్నపోతుల యాదగిరివి 4, మాయ రాములువి 2, దేవర బిక్షపతివి 2, గుండె వెంకటయ్యవి 2, మరాటి వీరస్వామి, గుండె కుమార్, పేర్ని శ్రీశైలం, నర్సింహులు, ద్యావర మల్లేష్, ఆంజనేయులు, బడితె ఆంజనేయులు, కొయ్యడ యాదయ్య, తదితర రైతుల బోర్లకు సంబంధించిన కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. పోలీసులు దుండగులను గుర్తించి మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## భారత రాజ్యాంగ విశిష్టతపై వ్యాసరచన పోటీలు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** భారత రాజ్యాంగం విశిష్టత పై హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మి రెడ్డి, భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ దేగల సారయ్య లు తెలిపారు. ముల్కనూర్ ఎస్ఆర్‌టి కళాశాలలో కరపత్రాన్ని నాయకులు గురువారం విడుదల చేశారు. ఈనెల 22న ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ముల్కనూర్ ఎస్ ఆర్ టి కళాశాలలో వ్యాసరచన పోటీలు ఉంటాయన్నారు. 24న ములుకనూరులో ఏర్పాటు చేస్తున్న రాజ్యాంగ విశిష్టత అనే అంశంపై సదస్సులో కాకతీయ యూనివర్సిటీ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిమ్మ సుదర్శన్ ప్రసంగం ఉంటుందన్నారు. 26న హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి సదస్సులో హైదరాబాద్ సల్వార్ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్ వాగిషన్ ప్రసంగం ఉంటుందన్నారు. వ్యాసరచన పోటీల విజేతలకు అతిథులచే బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెప్యాల ప్రకాష్, రేణికుంట్ల బిక్షపతి, డాక్టర్ ఏదులాపురం తిరుపతి, చుంచు ఐలయ్య, ఎదులాపురం మొగిలి, గాండ్ల పద్మ, వేముల జగదీష్, పెట్టెం కుమారస్వామి, తాళ్లపల్లి ప్రభాకర్, ఎల్బీ మల్లేశం, ఎస్ డి మసూద్ పాల్గొన్నారు.

